RNI No.APTEL/2011/38267

# ప్రత్యక్ష సాక్షి

తెలుగు దినపత్రిక



**విలేకరులు కావలెను**

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయుటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546



సంపుటి : 16 సంచిక : 067 ఆదివారం 20-09-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-


## 2014కు ముందు ఉన్న ఆస్తులు ఎన్ని... 2024లో ఉన్న ఆస్తులు ఎన్ని.....?

### లెక్క చెప్పి.. మీ నిజాయితీని నిరూపించుకోండి..కేసీఆర్.. డిమాండ్ చేసిన.. స్టేషన్ గణపురం ఎమ్మెల్యే కడియం





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

కేసీఆర్ కుటుంబానికి 2014లో ఉన్న ఆస్తులు ఎన్ని 2024లో ఉన్న ఆస్తులు ఎన్నో తెలంగాణ ప్రజలకు చెప్పాలని, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి డిమాండ్ చేశారు. రఘునాథ పల్లి మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్స వాలు,శంకుస్థాపనల కార్యక్ర మానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకు ముందు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ మరియు ముఖ్యమంత్రి సహా య నిధి చెక్కులను లబ్ధిదారు లకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా రఘునాథపల్లి మండలానికి సంబందించిన 24 మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారు లకు 24లక్షల 02వేల 784 రూపాయల విలువగల చెక్కులను మరియు 35మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 18లక్షల 25వేల 500రూపాయల విలువగల చెక్కులను పంపిణి చేశారు.

అనంతరం రఘునాథపల్లి మండల కేంద్రంలో 33లక్షలతో నిర్మించనున్న ఆహార దినుసుల గోదాం నిర్మాణానికి, 10లక్షలతో నిర్మించనున్న ఎస్సి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి, 10లక్షలతో నిర్మించనున్న కుర్మ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే 10లక్షలతో నిర్మించిన వివో భవనం, 10లక్షలతో నిర్మించిన సిసి రోడ్లతో పాటు గ్రామంలో నూతనంగా నిర్మించిన పలు ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదా రులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడు తూ,తెలంగాణ పేరు చెప్పుకొని అధికారంలోకి వచ్చిన కల్వ కుంట్ల కుటుంబం 10ఏళ్లలో అధికారాన్ని అడ్డంపెట్టుకొని వందల ఎకరాల భూమిని ఆక్రమించుకున్నారని, ఆరోపిం చారు. బిఆర్ఎస్ నాయకులు ధరణిని అడ్డంపెట్టుకొని ఏ రకంగా పేదల భూములను ఆక్రమించుకున్నారో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా వివరాలతో సహా వెల్లడించారని తెలిపారు. కేసీఆర్ కుటుంబానికి 2014ఎన్నికల అఫిడవిట్ లో ఒక్క ఎకరం లేదని చెప్పి 2024 వచ్చే సరికి వందల ఎకరాలు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబ ఆస్తులన్నీ కూడా అధికారాన్ని అడ్డం పెట్టుకొని అక్రమంగా సంపా దించినవే అని ఆరోపించారు.

2014కు ముందు మీ ఆస్తులు ఎన్ని ఇప్పుడు మీ ఆస్తులు ఎన్నో చెప్పాలని డిమాండ్ చేశారు. నిజంగా మీరు నీతి మంతులే అయితే 2014 లో ఉన్న ఆస్తులు ఎన్ని 2024లో ఉన్న ఆస్తులు ఎన్ని....? ఆ ఆస్తులు ఎలా వచ్చేయో తెలంగాణ ప్రజలకు చెప్పి నిజాయితీ నిరూపించుకో వాలని సవాల్ విసిరారు. స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గంలో మునుపేన్నడూ లేని విధంగా 1600 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతుంటే కొంతమంది కళ్ళకు కనిపిం చడం లేదని విమర్శించారు. 15ఏళ్ళు ఎమ్మెల్యే గా ఉన్న వ్యక్తి ఎం చేశాడో ప్రజలు ఆలోచించాలని తెలిపారు. చిల్లర పనులు,చిలిపి చేష్టలతో, అవినీతి, అక్రమాలతో నియోజకవర్గ పరువు తీశాడని ఆరోపించారు. 100పడకల ఆసుపత్రి, యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ఇంటిగ్రెటెడ్ రెవెన్యూ డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్, కాలువలకు మారమ్మత్తులు చేసి ప్రతీ గ్రామానికి చేరుతున్న గోదావరి జలాలతో నియోజక వర్గంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు, సిసి రోడ్లు, వివో భవనాలు, కమ్యూనిటీ హాల్లు, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలు జరుగు తున్నాయని తెలిపారు. నియోజకవర్గంలోని అర్హులైన ప్రతీ ఒక్క పేద కుటుంబానికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించ డమే ఏకైక సంకల్పంగా పని చేస్తున్నాని వెల్లడించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల కోసం ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని అలా ఎవరైనా అడిగితే నా దృష్టికి తీసుకు రావాలని సూచించారు.

## అభయ ఫౌండేషన్ సహకారంతో భవితపై విస్తృత అవగాహన సదస్సు..





ప్రత్యక్ష సాక్షి కరీంనగర్ టౌన్

విద్యార్థులు తప్పనిసరిగా లక్ష్యాలను ఏర్పాటు చేసు కోవడమే కాకుండా వాటిని సాధించే దిశగా కృషి చేయాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తద్వారా సమాజంలో ప్రత్యేకమైనటువంటి స్థానాన్ని కైవసం చేసుకుంటారని మరియు గుర్తించబడతారని అభయ ఫౌండేషన్ చైర్మన్ ఎస్ బాలచంద్ర, అభయ ఫౌండేషన్ స్పీకర్ పల్లవి, డాక్టర్ కే.అమర్నాథ్, ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు, సిఏ.ఎం హరీష్ బాబు, స్వదేశీ జాగరన్ మంచ్ రాష్ట్ర అధ్యక్షులతో స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో శనివారం నిర్వహించిన “భవిత” అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు తప్పనిసరిగా తల్లిదండ్రుల యొక్క మార్గ దర్శకాలను పాటించాలని మరియు గురువులు బోధించిన విషయాలను నిర్లక్ష్యం చేయకుండా సాధన చేసి వివిధ పోటీ పరీక్షలకు హాజరై ప్రతిభను చాటి ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకోవాలని వారు చెప్పారు. చాలామంది విద్యార్థులకు భద్రత పట్ల అవగాహన లేకపోవడం వలన ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని వాళ్ళు చెప్పారు. సంస్థల్లో విద్యార్థులకు భయం తొలగించడానికి అనేక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వారు చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు..

## వినాయక మండపంలో ఘనంగా కుంకుమ పూజ కార్యక్రమం..

డి సుధాకర్ ప్రత్యక్షహాసాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాలజిల్లా మెట్‌పల్లి పట్టణంలోని బాలకిషన్ నగర్ కాలనీ వినాయక మండపం వారి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా కుంకుమ పూజ కార్యక్రమం జరిగింది విగ్నేశ్వర స్వామి ప్రత్యేక పూజలు అనంతరం కాలనీ మహిళలు కుంకుమ పూజలలో పాల్గొన్నారు వేద పండితులకు దక్షిణ సమర్పించి ఆశీర్వాదాలు తీసుకున్నారు అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలోహాఆలయ కమిటీ తోట ప్రసాద్ కాలనీ అధ్యక్షులు తోట ప్రవీణ్ ఉపాధ్యక్షులు సాంబార్ శ్రీనివాస్ కార్యదర్శి చందనగిరి రమేష్ నాగేశ్వర్ గిరి పర్రే మిట్టీ శంకర్ మర్రి మహేష్‌హాహాకోరే రమేష్ బోయిని ప్రవీణ్ కరెంటు సురేష్ మహిళలు తదితరులు పాల్గొన్నారు



## వేయి స్తంభాలా దేవాలయంలో గణపతికి పంచామృత అభిషేకాలు..

### లక్ష వినాయక నామాలతో లక్ష గరిక పూజ..

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో శనివారం ఆరవ రోజు ఉదయం ఐదు గంటలకు నాదస్వర సేవ ఉత్తిష్ఠ గణపతికి మంత్ర అనుష్టానములు పంచామృత ఫల రసాభిషేకములు గణపతి సూక్త పంచసూక్త విధానంతో అభిషేకాదులు నిర్వర్తించి అనుష్టాన తర్పణములు చతురావృత్తితర్పణములు పూజలు నిర్వర్తించి లక్ష దూర్వాయుగ్మం పత్రితో గరక తో ప్రకృతి సహజమైనటువంటి గరకతో లక్ష గరిక దూర్వా యుగ్మ పూజతో లక్ష వినాయక నామాలతో లక్ష గరిక పూజ నిర్వర్తించడం జరిగినది షోడశోపచార పూజలు పాయ సాన్న నైవేద్యం నీరాజనం మంత్రపుష్పములు సమర్పించి మృణమయ ఉత్తిష్ఠ గణపతి ఆరాధన అనంతరం యాగ శాలలో గణపతి నవగ్రహ రుద్ర సహిత పంచసూక్త సహిత జయదిహోమాదులు నిర్వర్తించి లోక కళ్యాణార్థం భక్తుల మనోభావాలకు అనుగుణంగా సర్వారిష్టాలు తొలగాలని దీర్ఘకాలిక వ్యాధులు నశించాలని హోమం నిర్వర్తించడం జరిగినది నిత్య అన్న ప్రసాద వితరణ నిర్వ ర్తించడం జరిగినది. ఈ అన్న దాన ప్రసాద వితరణలో గోదావరి జిల్లాల నుండి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని అన్నం పరబ్రహ్మ స్వరూపంగా ప్రసాదాలు స్వీకరించారు సాయంకాల సమయంలో శివానంద కల్చరల్ ట్రస్ట్ బి సుధీర్ రావు శిష్య బృందం చే భాష సంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వర్తించడం జరిగినది ప్రదోష కాలంలో చతుర్వేద పూజ నిర్వర్తించి ప్రదోషకాల పూజ నిర్వహించడం జరిగినది..

ఈ రోజు పూజా కార్యక్రమంలో ఉభయ దాతలుగా విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కాగితోజు శివలింగాచారి, సోమ సురేష్,ఎర్రోళ్ల వంశీ,కట్ల రాజు వృక్షాల చంద్రశేఖర్ ఉభయ దాథలుగా వ్యవహరించారు వందలాది మంది భక్తులు స్వామివారిని మంగళ వాయి ద్యాలతో వేదమంత్రాలతో మహిళలు మంగళహారతులతో గశీ గణపతయే అంటూ స్వామి వారిని సింహ వాహనంపై హనుమకొండ



పట్టణ పుర వీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించడం జరిగినది ఈరోజు అలంకార విశిష్టత శనివారం కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి కలవ్ చండి వినాయకౌ ఇది పురాణ సూక్తి బట్టి కలియుగ దైవం శ్రీ బాలాజీ కలియుగంలో శీఘ్రఫ లములు ఇచ్చే దైవం శ్రీ మహా గణపతి కావున ఈ మూర్తులు ఇద్దరినీ ఏకీకృతం చేసి ఆరాధిస్తే కలియుగంలో ఉండే పాపాలు పరిహరింపబడి శీఘ్రముగా శివ ఫలితాలు కలుగుతాయని పురాణోక్తి. వైదిక కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ, ప్రణవ్ నిర్వ ర్తించారు. ఆలయ కార్య నిర్వాహణ అధికారి డి.అనిల్ కుమార్ ఉత్సవాలను పర్య వేక్షించారు. ఆలయ సిబ్బంది మధుకర్, రామకృష్ణ, రజిత తమ సేవలను అందించారు.

## 22-ఏ భూములపై అసెంబ్లీలో బీఆర్ఎస్ నేతల అక్రమాల గుట్టు రట్టు చేసిన సీఎం రేవంత్ రెడ్డి..

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. కోటూరి మానవతారాయ్



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్


22-ఏ నిషేధిత జాబితాలోని భూముల విషయంలో బీఆర్ఎస్ నేతలు ప్రజల్లో అనేక అపోహలు, అను మానాలు సృష్టిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోప ణాలు చేస్తున్నారని టీపీసీసీ అధికార ప్రతినిధి, వరంగల్ ఉ హనుమకొండ సమన్వయకర్త డా. కోటూరి మానవతారాయ్ తీవ్రంగా ఖండించారు. వరంగల్ డీసీసీ భవన్ లో హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వరంగల్ డీసీసీ అధ్యక్షుడు అయూబ్ సమక్షంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.కోటి ఎకరాల ప్రజల భూములను సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వం లోని కాంగ్రెస్ సర్కార్ నిషేధిత జాబితాలో పెట్టినట్లు బీఆర్ఎస్ నేతలు విషప్రచారం చేశారని, వారి తప్పుడు ప్రచారాన్ని ముఖ్యమంత్రి అసెంబ్లీ వేదికగా సమర్థవం తంగా తిప్పికొట్టారని మానవతారాయ్ తెలిపారు. అధికారం పోయాక 22-ఏ గురించి ఏమీ ఎరగనట్లు, రాజకీయ లబ్ధి కోసం ఈ సమస్యను కాంగ్రెస్ ప్రభుత్వమే సృష్టించినట్లు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, సంతోష్ రావు, జగదీశ్వర్ రెడ్డి, గంగుల కమలాకర్,గండ్ర వెంకటరమ ణారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, మైహోమ్ రామేశ్వర్ రావుల భూ ఆక్రమణల బట్టలు విప్పారని మానవతారాయ్ పేర్కొన్నారు. అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ కుటుంబాన్ని బోనులో బంధిం చారని, కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలతో ఇరుకున పెడదామని వ్యూహం పన్నిన బీఆర్ఎస్ నాయకులు, సీఎం వ్యూహంలో వారే చిక్కుకు పోయి అసెంబ్లీకి రాకుండా పారిపోయారని ఎద్దేవా చేశారు. 22-ఏ నిషేధిత జాబితాలో భూముల పట్ల ప్రజలకు సంపూర్ణ అవగాహన కలిగిస్తూ ప్రభుత్వ నిషేధిత జాబితాలో మొత్తం 1,02, 00,000 (కోటి రెండు లక్షల) ఎకరాలు ఉందని స్పష్టం చేశారు. ఇందులో 3,73,000 (మూడు లక్షల డెబ్బై మూడు వేల) ఎకరాలు మాత్రమే ప్రైవేటు భూమి అని, మిగిలిన 98,31,000 (తొంభై ఎనిమిది లక్షల ముప్పై ఒక్క వేల) ఎకరాల భూములు శాశ్వతంగా నిషేధిత జాబితాలోనే ఉంటా యని తేల్చి చెప్పారు.నిషేధిత జాబితాలో భూముల సమస్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఉ ందని, కేసీఆర్ పదేళ్ళ పాలనలో కూడా ఇది కొనసాగిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ లో నిషేధిత జాబితా (22-ఏ) లో పొరపాటున చేరిన ప్రైవేటు భూములను సరిదిద్దడానికి నాటి సీసీఎల్ఏ విసి మనో రంజన్ పేరుతో 03-11-2022 న సింఎంటి-3691-2022 సర్క్యులర్ విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. 22-ఏ జాబితాలో మార్పులు చేయాలని హైకోర్టు ఆదేశించగా కలెక్టర్లు పొరపాటున పాత జాబితానే తిరిగి పొందు పరచడం వల్లే ఇప్పుడు సమస్య ఉత్పన్నం అయింద న్నారు. ఈ పొరపాటు వల్ల స్వయానా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు కూడా నిషేధిత జాబితాలో చేరిందని మానవతారాయ్ వెల్లడించారు. ఈ పొరపాటును గ్రహించిన రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి , రెవిన్యూ అధికారులు ఈ తప్పును సరిచేస్తామని ప్రకటించారని తెలిపారు.

దీనిపై టోల్ ఫ్రీ నెంబర్ ఇచ్చి రాష్ట్ర వ్యాప్తంగా ఫిర్యాదులు తీసుకోగా, మొత్తం 980 ఫిర్యాదులు అందాయని, పొరపాటున నిషేధిత జాబితా లో చేరిన ప్రైవేటు వ్యక్తుల భూములను 15 రోజుల్లో పరిష్కారం చూపి రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని వెల్లడించారు. నిజంగా ఇది అందరి సమస్య కాదని, ఇది కోట్లాది మంది సమస్యగా బీఆర్ఎస్ నేతలు చిత్రీకరిస్తూ దొంగనాటకాలా డుతున్నారని ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్నప్పుడు నిషేధిత జాబితాలో ఉన్న వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను కొట్టేసిన బీఆర్ఎస్ నాయకుల సమస్య మాత్రమే ఇదన్నారు.

2004 వరకు ఎకరం భూమి లేని కేసీఆర్ కుటుంబ సభ్యు లకు 2026 కల్లా 9 జిల్లాలు, 24 మండలాలు, 31 గ్రామాల్లో 439.30 ఎకరాల భూములు ఎట్లా వచ్చాయో తెలంగాణ సమాజానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే కేటీఆర్ కుమారుడు హిమాన్షు కు 46 ఎకరాల మేజర్ అయిన కొద్దిరోజుల్లోనే ఎట్లా సంపాదించాడో కేటీఆర్ సమాధానం చెప్పాలన్నారు. కేసీఆర్ కుటుంబం మరియు బీఆర్ఎస్ నాయకుల భూముల బాగోతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెట్టగా, దానికి నష్ట నివారణ కోసం సీఎం రేవంత్ రెడ్డి కి 175 ఎకరాల భూములు ఉన్నాయని బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కేసీఆర్ తన ఫామ్‌హౌస్‌లో కలుపుకున్న ప్రభుత్వ భూమి లను శుద్ధితో అవమానించిన దళితులకు పంచాలనే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం అత్యంత అభినందనీయమని డా. కోటూరి మానవతారాయ్ కొనియాడారు.





# చెదరని ధర్మపురి.. తరగని వైభవం..

## శిథిలాల నుంచి శిఖరాల దాకా.. ధర్మపురి పునరుజ్జీవన గాథ

### ధర్మపురి క్షేత్రరాజంలో దాడులు.. విధ్వంసాలు.. పునర్నిర్మాణాల పరంపర

పుణ్యవాహిని గోదావరి నదీమతల్లి దక్షిణ వాహినియై పరమపావనంగా విలసిల్లే కరీంనగర్ సీమలోని ధర్మపురి క్షేత్రం తెలంగాణ ఆధ్యాత్మిక, సాహిత్య, సాంస్కృతిక ముఖచిత్రంలో ఒక సమున్నత శిఖరం. శైవ, వైష్ణవ సంప్రదాయాల సమన్వయ క్షేత్రంగా, వేదనాదాలు, మంత్రోచ్చారణలు నిత్యం ప్రతిధ్వనించే విద్యాకేంద్రంగా, శిల్పకళా శోభితమైన ప్రసిద్ధ పుణ్యధామంగా ఈ క్షేత్రం శతాబ్దాలుగా భాసిల్లుతోంది. తన సుమధుర భక్తిరసభరిత శతకంలో "ధర్మపురి శేషప్ప kabienni ... భూషణ వికాస శ్రీ ధర్మపురి నివాస అంటూ కీర్తించిన పవిత్ర ధామమిది. అయితే ధర్మపురి కేవలం శాంతియుత భక్తి ప్రవాహానికే కాదు, దక్కన్ పీఠభూమి రక్తసిక్తమైన సంక్షుభిత రాజకీయ యుద్ధ ఘర్షణలకు, విదేశీ దురాక్రమణదారుల కర్కశ దండయాత్రలకు, హృదయవిదారక ఆలయ విధ్వంసాలకు కూడా ప్రత్యక్ష సాక్ష్యంగా నిలిచింది. ధర్మపురి చరిత్రను నిశితంగా పరిశీలిస్తే అది కేవలం ఆలయాలు కూలిపోయిన విషాద గాథ మాత్రమే కాదు; మట్టిలో కలిసిన ప్రతిసారీ భస్మసింహాసనంపై నుంచి తిరిగి లేచే ఫీనిక్స్ పక్షిలా, స్థానిక ప్రజల అచంచల విశ్వాసంతో, సామూహిక చైతన్యంతో పదే పదే పునర్నిర్మితమైన అపూర్వ సాంస్కృతిక జీవన పరంపర. దక్షిణాపథంపై ఢిల్లీ సుల్తానుల కన్నుపడిన తరుణంలో కాకతీయ సామ్రాజ్యం తీవ్రమైన విపత్తును ఎదుర్కొంది. అల్లావుద్దీన్ ఖిల్జీ ఆజ్ఞలతో ఆయన సర్వసైన్యాధ్యక్షుడు మాలిక్ కాఫూర్ దక్కన్‌పై దండెత్తి, ఓరుగల్లు దుర్గాన్ని ముట్టడించేందుకు కదిలిన క్రమంలో క్రీస్తుశకం 1303 ప్రాంతంలో సేనల రాకపోకల వల్ల గోదావరి తీరప్రాంతం భీతావహ వాతావరణంలో కూరుకు పోయింది. ఆ తిరుగు ప్రయాణంలో ధర్మపురిలోని అత్యంత ప్రాచీనమైన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి, శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాలు తీవ్ర ధ్వంసకాండకు గురైనట్లు స్థానిక చారిత్రక సంప్రదాయాలు పేర్కొంటున్నాయి. కాకతీయుల శిల్పకళా సంపద, సజీవ శిలా సౌందర్యం మొదటిసారి పరాయి దండయాత్రల ధాటికి తీవ్రంగా గాయపడ్డాయి. ఆ తర్వాత కాకతీయ సామ్రాజ్య పతనం అనంతరం దక్కన్‌లో బహమనీ సుల్తానుల ప్రాబల్యం విస్తరించింది. బహమనీ సుల్తాన్ మహమ్మద్ షా కాలంలో హిజ్రీ 764 (సుమారు క్రీస్తుశకం 1362-63) లో ఓరుగల్లు దిశగా సాగిన సైనిక యాత్రల సమయంలో తెలంగాణ ప్రాంతంలోని ఎన్నో ఆలయాలతో పాటు ధర్మపురి క్షేత్రం కూడా దాడుల బారిన పడింది. అనంతరం బహమనీ సుల్తాన్ అహ్మద్ షా పాలనలో, రాచకొండ, దేవరకొండ కేంద్రాలుగా వెలుగొందుతున్న రేచర్ల పద్మనాయక వెలమ పాలకులపైకి అజీమ్ ఖాన్ నాయకత్వంలో సైన్యాలను పంపిన కాలంలోనూ ధర్మపురి కల్లోలితమైంది. స్థానిక కథనాలలో పేర్కొనే హిజ్రీ 838 కాలం ప్రామాణికంగా క్రీస్తుశకం 1434--1435 నాటి పరిణామాలతో సరిపోలుతోంది. ఈ దాడులలో స్వామివారి ప్రధాన విగ్రహాలను, ప్రాకారాలను భక్తులు ప్రాణాలకు తెగించి దాచిపెట్టడం లేదా గోదావరి గర్భంలో భద్రపరచడం వంటి ఉదంతాలు ఇక్కడి ప్రజల భక్తితత్పరతకు సాక్ష్యాలుగా నిలిచాయి.

ధర్మపురి ఆలయ చరిత్రలో అత్యంత విషాదకరమైన, చారిత్రకంగా సుస్పష్టమైన మరొక నల్లని అధ్యాయం మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు కాలంలో చోటుచేసుకుంది. క్రీస్తుశకం 1687లో గోల్కొండ కుతుబ్‌షాహీ రాజ్యం మొఘలుల వశమయ్యాక, దక్కన్ ప్రాంతం ఔరంగజేబు దక్కన్ సుబేదార్ల కఠిన పాలనలోకి వచ్చింది. ఆ సమయంలో హైదరాబాద్ సుబేదార్‌గా వ్యవహరించిన రుస్తుం దిల్ ఖాన్ ఆదేశాల మేరకు ధర్మపురిలోని ప్రసిద్ధ, అత్యద్భుత శిల్పకళా నిలయమైన ప్రాచీన అరవై స్తంభాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం సమూలంగా ధ్వంసం చేయబడింది. అంతటితో ఆగక, క్రీస్తుశకం 1693 ప్రాంతంలో ఆ ప్రాచీన దేవాలయ స్థానాన్ని, అవశేషాలను మసీదుగా మార్చి, అబుల్ హసన్ ఫరాజును మౌజన్‌గా నియమించి, దాని నిత్య నిర్వహణకై వంద బీగాల వ్యవసాయ భూమిని సమకూర్చినట్లు నాటి రెవెన్యూ దస్తావేజులు, పర్షియన్ ఫర్మానాలు, స్థానిక పురావస్తు ఆధారాలు స్పష్టం చేస్తున్నాయి. ఇంతటి పెను విధ్వంసం జరిగి, శతాబ్దాల నాటి మూలవిరాట్టు నిలయం పరాయి కట్టడంగా మారినప్పటికీ ధర్మపురి ఆత్మ విశ్వాసాన్ని కోల్పోలేదు. రామభద్రాశ్రమానికి చెందిన తపోధనుడు, ఆధ్యాత్మికవేత్త నారాయణ దీక్షితులు ధర్మపురికి దక్షిణ దిశగా 'నారాయణపురం' పేరిట ధార్మిక ఆవాసాన్ని నెలకొల్పి, వేదపాఠశాలలను, ఆగమ సంప్రదాయాలను, నిత్యాగ్నిహోత్రాలను ఆశ్రమ ప్రాంగణంలో నిరంతరాయంగా కొనసాగించారు. భౌతిక కట్టడాలు నేలమట్టమైనా, ఆధ్యాత్మిక జ్ఞానజ్యోతి ఆరిపోకుండా కాపాడటంలో ఈ ఆశ్రమాలు, పండిత శ్రేష్ఠులు వహించిన పాత్ర అమోఘమైనది.

తదనంతరం 1724లో మీర్ కమరుద్దీన్ నిజాముల్ ముల్క్ చేత అసఫ్‌జాహీ రాజవంశం హైదరాబాద్ రాజ్యంలో స్థిరపడిన తర్వాత, సుమారు 1724 నుండి 1750 మధ్యకాలంలో ధర్మపురి క్షేత్రంలో మహా పునర్నిర్మాణ శకం ఆరంభమైంది. ధర్మపురి భక్తులు, స్థానిక జమీందారులు, పండితులు నడుం బిగించి, నూతన ప్రాకారాలతో, ఆగమ శాస్త్రోక్తంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి పాత ఆలయాన్ని పునరుద్ధరించారు. ఆలయ పునర్నిర్మాణమంటే కేవలం రాళ్లు, సున్నంతో గోడలు లేపడం మాత్రమే కాదు; లుప్తమైపోయిన నిత్య ధూపదీప నైవేద్యాలను, బ్రహ్మోత్సవాలను, రథోత్సవాలను, వేదపారాయణాలను, రసవత్తరమైన సంస్కృతీ పరంపరను పూర్వవైభవంతో పునఃప్రతిష్ఠించడం. ప్రజల సామూహిక విశ్వాసానికి ఈ ఆలయం తిరిగి ప్రాణం పోసుకుంది. అయితే క్రీస్తుశకం 1858లో, నిజాం అఫ్జల్ ఉద్దౌలా పరిపాలనా కాలంలో మరొక తీవ్ర సంక్షోభం వచ్చిపడింది. ఆంగ్లేయులకు వ్యతిరేకంగా చెలరేగిన తిరుగుబాట్ల కల్లోల నేపథ్యంలో, నిజాం సరిహద్దుల్లో సంచరిస్తున్న రోహిల్లా సాయుధ ముఠాలు ధర్మపురిపై ఆకస్మికంగా విరుచుకుపడ్డాయి. వారు ఊరిలోని గృహాలను, వ్యాపారులను దోచుకోవడమే కాకుండా, పవిత్ర దేవాలయాలను కొల్లగొట్టి, విగ్రహాలను అపవిత్రం చేసి, భీతావహాన్ని సృష్టించారు. దాడి ముగిసిన వెంటనే ఏమాత్రం అధైర్యపడక ధర్మపురి ప్రజలు ఏకతాటిపై నిలిచి, పుష్య బహుళ ఏకాదశి పర్వదినాన ఆలయాలలో సంప్రోక్షణ, మహాశాంతి హోమాలు, మహాసంకల్ప శుద్ధి కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించి దైవశక్తిని పునరుద్ధరించుకున్నారు. దోపిడీకి గురైన సంపదను తిరిగి సమకూర్చుకుంటూ నరసింహుని సన్నిధిని మళ్లీ వెలిగించారు.


ధర్మపురి క్షేత్ర చరిత్రను సింహావలోకనం చేసుకుంటే కనిపించేది దాడుల వికృత రూపాలు కావు; వాటన్నింటినీ అధిగమించిన భారతీయ సమాజపు అజేయమైన పునర్నిర్మాణ సంకల్పం. విదేశీ తుపాకులు, కరవాలాలు శిల్పాలను ఖండించగలిగాయేమో కానీ, ప్రజల గుండెల్లో కొలువై ఉన్న నరసింహుని భక్తిని తుడిచిపెట్టలేకపోయాయి. ఒక తరం శిథిలాలను చూసి రోదిస్తే, తర్వాతి తరం అదే శిథిలాల నుంచి నూతన గోపురాలను నిర్మించి నిలబెట్టింది. గోదావరి అలలు ఎన్ని శతాబ్దాల కన్నీటిని తనలో కలుపుకున్నాయో, అన్ని పునరుజ్జీవన ఘట్టాలను చూసి పులకించాయి.

నేడు ధర్మపురిలో చేపట్టే ప్రతి సంరక్షణ చర్య, పునర్నిర్మాణ ప్రాజెక్టు ఈ మహోన్నత చారిత్రక పోరాటాన్ని, పూర్వీకుల త్యాగాలను స్మరిస్తూ సాగాలి. శతాబ్దాల దాడులను తట్టుకుని నిలిచిన కాకతీయ, కళ్యాణి చాళుక్యుల శిల్పకళా ఖండాలను, ప్రాచీన శిలాశాసనాలను, అన్ని దేవాలయాల అవశేషాలను భద్రపరుస్తూ, వైదిక-ఆగమ రీతులకు లోబడి ఈ క్షేత్ర వైభవాన్ని కాపాడుకున్నప్పుడే ధర్మపురి అమర చరిత్ర భావితరాల జాతి చైతన్యానికి నిరంతర దీపస్తంభమై దిశానిర్దేశం చేస్తుంది.

**సంగన భట్ల రామకృష్ణయ్య, ధర్మపురి**

# నిజామాబాద్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మహిళా హక్కుల సాధన దిశగా జిల్లా స్థాయి సమావేశం..

**యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్**



పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా మహిళా హక్కుల సాధనే లక్ష్యంగా శనివారం రోజున (ఎమ్మార్పీఎస్) (ఎం ఎస్ పి)ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మహిళా సమావేశం నేడు ఘనంగా జరిగింది. పట్టణంలోని పూలాంగ్ చౌరస్తాలో గల సందీప్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున మహిళా కార్యకర్తలు, నాయకులు హాజరయ్యారు. మాదిగ ఉపకులాల మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, రిజర్వేషన్ల అమలులో జరుగుతున్న అన్యాయం, విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో మహిళలకు దక్కాల్సిన వాటా పై ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. (ఎమ్మార్పీఎస్)పోరాటం కేవలం రిజర్వేషన్ పోరాటమే కాదు, సామాజిక న్యాయం కోసం, ఆత్మగౌరవం కోసం చేస్తున్న పోరాటం అని అన్నారు. అందులో మహిళల పాత్ర కీలకమని, (ఎం ఎస్ పి) ఆధ్వర్యంలో మహిళలను మరింత చైతన్యవంతం చేసి ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో మండల స్థాయిలో మహిళా చైతన్య సదస్సులు నిర్వహించి, ప్రతి గ్రామంలో మహిళా కమిటీలు బలోపేతం చేస్తామని ఈ సమావేశంలో తీర్మానించారు. ఈ కార్యక్రమానికి మాదిగ మహిళ సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్మట్టు పద్మ మాదిగ, జాతీయ కోర్ కమిటీ సభ్యులు పెద్దొల్ల యమునా మాదిగ, సత్యక్క, జిల్లా నాయకులు కన్నూరు సుధా మాదిగ, నాయకురాలు తదితరులు పాల్గొన్నారు

# బ్రదర్స్ యూత్ ఆధ్వర్యంలో కుంకుమార్చన..

**ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట**

వరంగల్ నగరంలోని రంగసాయిపేట చిట్ల వాడ లో బ్రదర్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రుల సందర్భంగా శనివారం రోజున కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహిళలు యూత్ సభ్యులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు



# మంథని గోదావరి తీరంలో నిమజ్జన స్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్



**టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్**

పెద్దపల్లి జిల్లా మంథని శనివారం గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్ , మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు పెంటరి రాజు , ఎల్లంకి వంశీధర్ గార్లతో కలిసి బుద్దె స్వామి సర్కిల్ ఇన్స్పెక్టర్ , ఎన్ . సందీప్ సబ్ ఇన్స్పెక్టర్ తో పోలీస్ శాఖ అధికారులతో గోదావరి నది వద్ద ఏర్పాట్లు గణేష్ నిమజ్జన మార్గం, నిమజ్జన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జన మార్గంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు, పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, మాట్లాడుతూ, గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు మున్సిపల్ శాఖ, పోలీస్ శాఖ సమన్వయంతో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. నిమజ్జన మార్గంలో పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణతో పాటు భక్తుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ గణేష్ నిమజ్జన కార్యక్రమం సజావుగా, ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. భక్తులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అధికారులకు సహకరించి నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎరుకల రమేష్ , లైశెట్టి రాజు , గౌతమేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ గుండా రాజు , లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ చైర్మన్ వంగల తిరుమలేష్,మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్‌లో కరెన్సీ గణనాథుడు..

## రూ..9,99,999 కరెన్సీతో అలంకరణ..

## ఆర్యవైశ్య భవన్ లో భక్తులను ఆకట్టుకున్న గణనాథుడు..



**ప్రత్యక్ష సాక్షి, సుల్తానాబాద్**

సుల్తానాబాద్ పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యం లో ఆర్యవైశ్య భవన్ లో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వర స్వామి వారికి 9,99,999 రూపాయల కరెన్సీ మాలలతో అలంకరించారు, ఇందులో 20, 50, 100, 500 నోట్ల తో గణనాధుని అందంగా అలంకరించారు, భక్తులు అధిక సంఖ్యలో చేరుకొని కరెన్సీ అలంకరణలో ఉన్న గణేష్ ని ఆసక్తిగా తిలకించారు... పూజా కార్యక్రమంలో చకిలం మారుతి లత, అరుణ్ సౌమ్య , చిట్టి మల్ల వినయ్ వర్షిత దంపతుల చే అర్చకులు పారువెల్ల అభిషేక్ శర్మ పూజలు చేయించారు... ఈ కార్యక్రమం లో పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు కొమురవెల్లి రామ్మూర్తి, అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, సెక్రటరీ తోడుపునూరి రాజేంద్రప్రసాద్, క్యాషియర్ కొమురవెల్లి (కేవి) శ్రీనివాస్, పట్టణ మహిళా అధ్యక్షురాలు బాదం వాణి, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి స్నేహ సేన యువసేన గణేష్ మండపం వద్ద అన్న ప్రసాదన్న వితరణ కార్యక్రమం..



**డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్**

జగిత్యాలజిల్లా మెట్‌పల్లి పట్టణంలోని దుబ్బవాడలో స్నేహ సేన యువసేన వద్ద 24వ గణపతి నవరాత్రి ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు అందులో భాగంగా శనివారం గణపతి మండపం వద్ద అన్న ప్రసాదన్న వితరణ కార్యక్రమం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు గారు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మాజీ కౌన్సిలర్ ఓజ్జల బుచ్చిరెడ్డి యువ న్యాయవాది ఓజ్జల శ్రీనివాస్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఓజ్జల శ్రీనివాస్ పుప్పాల రాజన్న కటికే రాజ్ కుమార్ యూత్ సభ్యులు చరణ్ గంగాధర్ స్వరాజ్ రాజు చైతన్య రామకృష్ణ పురుషోత్తం అరుణ్ సాయి రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మాణిక్యమ్మకు ఘనంగా శ్రద్ధాంజలి..

**టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి రిపోర్టర్ మంథని రూరల్**



హైదరాబాద్‌లోని మంథని మండలం సూరయ్యపల్లి గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది శ్రీ మాదాడి ప్రభాకర్ రెడ్డి సతీమణి శ్రీమతి మాణిక్యమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. వారి పెద్ద కర్మ కార్యక్రమానికి మంథని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్. ఆకుల కిరణ్ ఆధ్వర్యంలో కొంతమంది. శనివారం మంథని నుండి హైదరాబాద్ కు వారి నివాసానికి చేరుకొని మాణిక్యమ్మ చిత్రపటానికి పుష్పాలు అక్షంతలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండ శంకర్ సీనియర్ న్యాయవాదులు రగొత్వం రెడ్డి,హరిబాబు "కాంగ్రెస్ పార్టీ నాయకులు గోటికారి కిషన్ మెండే రాజయ్య "సహెచ్ రత్నాకర్ రెడ్డి, ఏఎంసీ ఎక్స్ డైరెక్టర్ పెండెం రాజేష్, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ చౌక్, మంచిర్యాల చౌరస్తాలో నూతన ట్రాఫిక్ ఔట్‌పోస్ట్ బూత్‌లు ప్రారంభం..




**(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్)**

నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రయాణికుల భద్రతే ధ్యేయంగా తెలంగాణ చౌక్, మంచిర్యాల చౌరస్తాలో ఏర్పాటు చేసిన నూతన ట్రాఫిక్ ఔట్‌పోస్ట్ బూత్‌లను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. నగరంలోని రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలను నియంత్రించడంతో పాటు నిరంతరం పర్యవేక్షించేందుకు ఈ ఔట్‌పోస్ట్ బూత్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రయాణికులు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామితో పాటు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు సంజీవ్, అంజయ్య, సబ్-ఇన్‌స్పెక్టర్లు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# బొమ్మలగుట్ట శాసనం నుంచి ధర్మపురి అగ్రహారం చరిత్ర, సమాజం నిలిపిన వారసత్వం

## వేములవాడ చాళుక్యుల కాలం నాటి ధర్మపురి అగ్రహారం...వేద విజ్ఞానానికి వేయేళ్ల వారసత్వం





దక్షిణ గంగానదిగా భక్తజన హృదయాలను పునీతం చేసే పవిత్ర గోదావరీ నదీమతల్లి తరంగాల మృదుమధుర నినాదాల నడుమ, యుగయుగాల పురాణ ప్రాశస్త్యంతో పాటు ప్రాచీన శాసన వైభవాన్ని తన గర్భంలో నిలుపుకున్న చారిత్రక జ్ఞానపీఠం ధర్మపురి క్షేత్రం. ధర్మపురి అనగానే సాధారణ భక్తులకు కనుల ముందు సాక్షాత్కరించేది కేవలం ఉగ్రరూపుడై వెలసి భక్తుల పాలిట శాంతమూర్తిగా మారిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దివ్య సన్నిధానం, ఆలయ ప్రాకారాలు, రామలింగేశ్వర స్వామి సన్నిధి, గోదావరి పుణ్యస్నానాలు మాత్రమే. అయితే చారిత్రక దృక్కోణంతో కాలగర్భాన్ని తరచి చూసిన పరిశోధకుడికి మాత్రం ధర్మపురి ఒక సహస్రాబ్ది వైదిక విద్యా విశ్వవిద్యాలయంగా, అసమానమైన అగ్రహార సాంస్కృతిక కేంద్రంగా, సాహితీ సృజనకు జన్మస్థానంగా గోచరిస్తుంది. భారతీయ సనాతన సంస్కృతిలో 'అగ్రహారం' అనేది కేవలం భూస్వామ్య వ్యవస్థలో భాగంగా పాలకుల ద్వారా విద్వాంసులకు సమర్పించబడిన నివాస స్థలమో లేక సాగుభూమి విస్తీర్ణమో మాత్రమే కాదు. అది సమస్త వేద, వేదాంగ, తర్క, మీమాంసాది శాస్త్రాల మథనం జరిగే దివ్య వేదిక. నిరంతర ధర్మాచరణకు, నిస్వార్థ విద్యా ప్రదానానికి, నిత్య క్రతువులకు, సమాజ శ్రేయస్సుకు ఆలవాలమైన ఒక సుసంపన్న సామాజిక జీవన వ్యవస్థకు అది ప్రతీక. అందునా తెలంగాణ నేలపై గోదావరి తీరాన సహస్ర వత్సరాల నిరంతర ధారగా వర్ధిల్లిన ధర్మపురి అగ్రహారానికి ఉన్న స్థానం దక్షిణ భారత సాంస్కృతిక, భాషా చరిత్రలలో అత్యంత ఉదాత్తమైనది, అసమానమైనది.

ధర్మపురి అగ్రహార చరిత్ర మూలాలను స్పృశించాలంటే వెయ్యేళ్లకు పైగా కాలప్రవాహంలో వెనక్కి పయనించి వేములవాడ చాళుక్యుల స్వర్ణయుగంలోకి అడుగుపెట్టక తప్పదు. పదో శతాబ్దపు తొలిభాగంలో వేములవాడను రాజధానిగా చేసుకుని సకల కళలను పోషిస్తూ సువిశాల రాజ్యాన్ని ఏలిన చాళుక్య మహారాజు రెండవ అరికేసరి ఆస్థానంలో కన్నడ సారస్వత రథసారథి, యుగకవి పంప మహాకవి అత్యున్నత గౌరవ మన్ననలను పొందాడు. తన అసమాన ప్రతిభతో, శైలీ విన్యాసంతో వ్యాస భారతాన్ని అనుసరించి "విక్రమార్జున విజయం" లేదా "పంప భారతం" వంటి జగద్విఖ్యాత కావ్యాన్ని, అలాగే జైన తీర్థంకరుల చరిత్రను తెలిపే "ఆదిపురాణం" వంటి మహాకావ్యాన్ని ఆవిష్కరించి కన్నడ సారస్వత లోకంలో ఆదికవిగా చిరస్మరణీయుడయ్యాడు. ఆ మహామేధావి కవితా చాతుర్యానికి, పాండిత్య ప్రకర్షకు ముగ్ధుడైన అరికేసరి మహారాజు ఆయనను "కవితాగుణార్ణవ" అనే విశిష్ట బిరుదంతో సత్కరించడమే గాక, పవిత్ర ధర్మపురిని సర్వాభ్యంతర రహితమైన అగ్రహారంగా దానమిచ్చి గౌరవించాడు. ఈ మహత్తర చారిత్రక ఘట్టానికి సజీవ సాక్ష్యంగా నేటి కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కురిక్యాల సమీపంలోని బొమ్మలగుట్టపై రాతి గుండ్రాలపై చెక్కిన శాసనం నేటికీ కాల పరీక్షను తట్టుకుని నిలిచి వెలుగుతోంది.

కురిక్యాల బొమ్మలగుట్టపై పంప మహాకవి అనుంగు సోదరుడు, గొప్ప జైన పండితుడు, వాగ్గేయకారుడు, కళాపోషకుడైన జినవల్లభుడు వేయించిన శాసనం భారతీయ శాసనరంగంలోనే ఒక అపురూప మైలురాయిగా ప్రసిద్ధి చెందింది. క్రీస్తుశకం 945 ప్రాంతానికి చెందిన ఈ శాసనం సంస్కృతం, కన్నడం, తెలుగు భాషల త్రివేణీ సంగమంగా అలరారుతోంది. జినవల్లభుడు బొమ్మలగుట్టపై సిద్ధ ప్రతిమలను, వర్ధమాన మహావీరునితో సహా ఇతర తీర్థంకరుల దివ్య శిల్పాలను చెక్కించి, "త్రిభువన తిలక" జినాలయాన్ని నిర్మించి, మనోహరమైన "మదనవిలాస" ఉద్యానవనాన్ని తీర్చిదిద్ది, తన అన్నగారి కీర్తి చిరస్థాయిగా నిలిచేలా "కవితాగుణార్ణవ" తటాకాన్ని తవ్వించిన వృత్తాంతాన్ని ఈ శాసనం అత్యంత రమణీయంగా వర్ణిస్తుంది. అంతటితో ఆగక, ఈ శాసనంలో జినవల్లభుడు పొందుపరిచిన తెలుగు కంద పద్యాలు తెలుగు భాషా పరిశోధకులకు అపురూపమైన చారిత్రక నిధులుగా మారాయి. నన్నయ భట్టారకునికి పూర్వమే తెలుగు ఛందోరీతులు ఎంతటి లలితమైన, పరిపక్వమైన సాహిత్య పరిమళాన్ని వెదజల్లాయో నిరూపించడానికి ఈ శాసనంలోని తెలుగు కంద పద్యాలే తొలి లిఖిత తార్కాణాలుగా నిలిచాయి.

వినుత చాళుక్య వంశపతి మిక్కరి కేసరి సంద విక్రమార్జున విజయక్కే ధర్మపురం మెందు మదేయ మిదెందు కీర్తి శాసన...

అలాగే బరదుదే తాంబ్ర శాసన మదేయమే ధర్మపురం నెగర్తేవే త్తరిగన కొట్టుదే నెగర్ధ పంపన ...

అంటూ సాగే ఆ పద్యాల్లోని ధర్మపురి క్షేత్ర ప్రస్తావన ఎంతటి ఉన్నత ప్రాచీనత్వం సంతరించుకుందో ప్రపంచానికి చాటిచెప్పాయి. తెలుగు భాషకు కేంద్ర ప్రభుత్వం ప్రాచీన హోదాను ప్రసాదించిన పరిశోధనా పర్వంలో బొమ్మలగుట్ట శాసనానికి లభించిన ప్రాధాన్యం తిరుగులేనిది. అటువంటి జగద్విఖ్యాత శాసనంలో ధర్మపుర ప్రస్తావన ఉండటం, పంపనికి దానిని అగ్రహారంగా సమర్పించినట్లు లిఖితపూర్వకంగా నమోదు కావడం ఈ నేల ఎంతటి ప్రాచీన రాచరిక గౌరవాన్ని, భాషా వైభవాన్ని, విద్వత్ ప్రతిపత్తిని అనుభవించిందో నిస్సంశయంగా రుజువు చేస్తోంది. వేములవాడ రాజులు వైదిక ధర్మానికి, జైన మతానికి సమదృష్టితో ఆశ్రయం కల్పిస్తూ సమన్వయ సంస్కృతిని ప్రోది చేసిన వైనం, ఆ క్రమంలోనే వైదిక విజ్ఞాన భాండాగారంగా ధర్మపురిని సకల సదుపాయాలతో అగ్రహారంగా తీర్చిదిద్దిన తీరు చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగినది.

ధర్మపురి అగ్రహారంగా రూపుదిద్దుకున్న నాటి నుంచి శతాబ్దాల పాటు నిర్వహించిన విద్యా ధర్మ బాధ్యత అసాధారణమైనది. అగ్రహార వ్యవస్థ యొక్క ప్రధాన ప్రాణవాయువు జ్ఞానదానమే. ఇక్కడ నివసించిన పండిత ప్రకాండులు తమ స్వగృహాలనే నిత్యాన్నదాన సహిత గురుకుల పాఠశాలలుగా మార్చుకున్నారు. ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదాలతో పాటు వేదాంగాలు, ఉపనిషత్తులు, ధర్మశాస్త్రాలు, మీమాంస, తర్కం, జ్యోతిషం, సంస్కృత వ్యాకరణాలను నిరంతరాయంగా శిష్యకోటికి బోధించేవారు. దేవాలయం అనేది కేవలం ధూపదీప నైవేద్యాల సమర్పణకు మాత్రమే పరిమితం కాక, నిత్యం వేదఘోషలతో, శాస్త్రార్థ చర్చలతో, విద్వత్సభలతో, ఆధ్యాత్మిక ప్రబోధాలతో మార్మోగే జ్ఞానపీఠంగా విలసిల్లింది. అగ్రహార వ్యవస్థలో ఆలయం, పండిత సమాజం, గురుశిష్య పరంపర, నిత్యాన్నదాన సంప్రదాయాలు పరస్పరం ఆధారపడుతూ ఒక సమాంతర సాంస్కృతిక ప్రవాహంగా సాగాయి. ధర్మపురి పండితులు కాశీ మొదలుకుని దక్షిణ భారతంలోని నిజాం సంస్థానం, గద్వాల, వనపర్తి, ఆత్మకూరు వంటి ప్రసిద్ధ సంస్థానాల వరకు పర్యటించి, అక్కడి రాజసభలలో తమ విద్వత్తును ప్రదర్శించి దిగ్విజయాలు సాధించేవారు. గద్వాల మహారాజులు నిర్వహించే విద్వత్సభల్లో ధర్మపురి శాస్త్రవేత్తలు పొందిన గౌరవ సత్కారాలు, అగ్రహార బిరుదులు ఆనాటి చారిత్రక రికార్డులలో కనిపిస్తాయి. కేవలం అక్కడ నివసించిన కుటుంబాల సంఖ్యతో కాక, అక్కడి నుండి ప్రభవించిన పాండిత్య విస్తృతితో, శిష్య పరంపరతోనే ధర్మపురి యావత్ భారతదేశంలో "దక్షిణ కాశీ" అన్న ఖ్యాతిని సార్థకం చేసుకుంది.

ధర్మపురి అగ్రహార చరిత్రను కేవలం ఆధ్యాత్మిక, వైదిక కోణంలోనే కాకుండా సామాజిక-ఆర్థిక దృక్కోణంలో విశ్లేషిస్తే స్థానిక సమాజం ప్రదర్శించిన స్వయంప్రతిపత్తి, స్వావలంబన మరింత ఆశ్చర్యపరుస్తాయి. గోదావరి వంటి మహానది పక్కనే ప్రవహిస్తున్నప్పటికీ, ఎగువ ప్రాంతాల మెట్ట భూములను సస్యశ్యామలం చేయడానికి, వర్షపు నీటిని పొదుపుగా ఒడిసిపట్టడానికి ధర్మపురి పరిసర ప్రాంతాల్లో నిర్మితమైన చెరువులు, కుంటలు, కాలువలు స్థానిక ప్రజల సామూహిక శ్రమతోనే రూపుదిద్దుకున్నాయి. రాజరిక కోశాగారాల నిధుల కోసమో, దండయాత్రల విజయాల మిగులు కోసమో ఎదురుచూడకుండా సమాజమే పరస్పర సహకారంతో జలవనరులను తవ్వుకుంది. కాలక్రమంలో పాలకుల మారినా ఈ ప్రత్యేక స్థితి చెక్కుచెదరలేదు. ఆసఫ్‌జాహీ నిజాం నవాబుల పరిపాలనా కాలంలో కూడా ధర్మపురి భూముల స్వయం సమృద్ధిని గుర్తించి ప్రత్యేక జాగీరు విచారణలు నిర్వహించినట్లు పూర్వపు అధికారిక దస్తావేజులు సూచిస్తున్నాయి. దేశముఖులు, దేశపాండేలు వంటి స్థానిక రెవెన్యూ అధికారులు ధర్మపురి స్వయంపోషకత్వాన్ని ప్రశంసిస్తూ రాజప్రభుత్వానికి నివేదికలు పంపేవారు.

ఈ విశిష్ట సామాజిక-ఆర్థిక నిర్మాణమే ధర్మపురికి ప్రత్యేకమైన భూమి శిస్తు రాయితీలను కల్పించింది. ప్రాచీన కాలం నుంచి నిజాం పాలన వరకు, ఆపై స్వాతంత్ర్యానంతర కాలంలో కూడా ధర్మపురి గ్రామానికి సాధారణ ప్రాంతాలకంటే తక్కువ శిస్తు 4వ వంతు చెల్లించే సాంప్రదాయ మినహాయింపు అమలులో ఉండేది. అయితే 1978 ప్రాంతంలో కరీంనగర్ జిల్లా పరిపాలనా యంత్రాంగం ఈ చారిత్రక మినహాయింపును రద్దు చేసి, సాధారణ గ్రామాలకు విధించినట్లే పూర్తిస్థాయి భూమి శిస్తును ధర్మపురిపై రుద్దేందుకు ప్రయత్నించింది. ఆ క్లిష్ట సమయంలో ధర్మపురి సాంస్కృతిక ఉనికిని, రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు నాటి ప్రముఖ నాయకులు వెలిచాల జగపతి రావు, మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు వంటి ప్రజాప్రతినిధులు తీవ్రంగా శ్రమించారు. వారు నాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ మంత్రి పి. నర్సారెడ్డి వద్దకు ధర్మపురి అగ్రహార చరిత్రను, రైతుల శ్రమ సంస్కృతిని, పూర్వపు జాగీరు విచారణ పత్రాలను నివేదించి, ప్రభుత్వం నుంచి పన్ను ఉపశమనాన్ని సాధించి ధర్మపురి ఆత్మగౌరవాన్ని నిలబెట్టారు. ఈ చారిత్రక పోరాటం ధర్మపురి ప్రజల ఐక్యతకు, వారి నేల పట్ల ఉన్న సాంస్కృతిక బంధానికి నిదర్శనంగా నిలుస్తుంది. అలాగే నిజాం నవాబుల పరిపాలనా కాలంలో ధర్మపురి క్షేత్ర నిర్వహణ వ్యవస్థ ఎంతో పకడ్బందీగా, ప్రజాస్వామిక పద్ధతిలో సాగేది. ఆనాటి పత్రాలు, వంశపారంపర్య దస్తావేజుల ప్రకారం నాటి ఇందారపు రామయ్య గారి నాయకత్వంలో క్షేత్రసభ అత్యున్నత నిర్ణయాధికార వేదికగా పనిచేసేది. ఆలయ నిర్వహణ, ఉత్సవాల ఏర్పాట్లు, భక్తుల సౌకర్యార్థం తీసుకోవాల్సిన చర్యలను ఈ సభ నిర్ణయించేది. మరోవైపు పవిత్ర గోదావరి నది తీర్థవిధులు, దేవాలయ అర్చకత్వ, పౌరోహిత్య బాధ్యతలను బొజ్జా కుటుంబీకులు అత్యంత నిష్ఠతో నిర్వహించేవారు. ఇవి కేవలం కొన్ని కుటుంబాల వ్యక్తిగత హోదాలు కావు; ఒక ప్రాచీన పుణ్యక్షేత్రం క్రమశిక్షణతో, నిరంతరాయంగా, ఎలాంటి వివాదాలు లేకుండా తరతరాలుగా ఎలా సాగాలో నిర్దేశించిన సువ్యవస్థీకృత కార్యాచరణ నమూనాలు. ఈ అంతర్గత పరిపాలనా సౌలభ్యమే పరాయి పాలకుల కాలంలోనూ, రాజకీయ సంక్షోభాల సమయాల్లోనూ ధర్మపురి అగ్రహార జీవనం చెదిరిపోకుండా నిలబడటానికి దోహదం చేసింది. ధర్మపురి అగ్రహార వైభవంలో అత్యంత కీర్తించదగిన, చరిత్ర పుటల్లో శాశ్వతంగా లిఖించదగిన మరో మహోన్నత అధ్యాయం ఇక్కడి పండిత సమాజం ప్రదర్శించిన త్యాగనిరతి, ప్రజాహిత గుణం. ధర్మపురి నేడు ఉత్తర తెలంగాణకే తలమానికమైన విద్యా, వైద్య కేంద్రంగా భాసిల్లుతోందంటే దానికి కారణం నాటి అగ్రహార వైదిక కుటుంబాలు చేసిన ఉదార భూదానాలే. పేద విద్యార్థులు జ్ఞానార్జన చేసి ఉన్నత స్థానాలకు ఎదగాలన్న సంకల్పంతో ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు, తదనంతర ప్రభుత్వ జూనియర్ కళాశాలకు, సంస్కృతాంధ్ర డిగ్రీ కళాశాలకు, స్థానిక బ్రాహ్మణ కుటుంబాలు ఎంతో విలువైన భూములను దానపూర్వకంగా ప్రభుత్వానికి అప్పగించాయి. అలాగే సమాజంలో రోగగ్రస్తులైన ఆర్తుల బాధలను నివారించడానికి నిర్మించిన ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి, సంప్రదాయ యునాని వైద్యశాల, ఇతర ప్రభుత్వ కార్యాలయాల సముదాయాలు కొలువుదీరిన భూములు సైతం ఈ అగ్రహార పెద్దలు సమర్పించినవే. భగవంతుడిచ్చిన సంపదను, భూమిని సమాజ సేవకు, సర్వజనుల హితానికి అర్పించడమే నిజమైన పరమార్థమనే వైదిక ధర్మ సూత్రాన్ని వారు ఆచరణలో చేసి చూపించారు. ఈ త్యాగబుద్ధి ధర్మపురి సామాజిక చరిత్రలో ఒక బంగారు అధ్యాయం. అందుకే ధర్మపురి అగ్రహార వైభవాన్ని కేవలం గతకాలపు ఒక వర్గానికి చెందిన నివాస ప్రాంతంగానో, సంకుచిత దృష్టితోనో చూడటం ఆ మహోన్నత నేల చరిత్రకు అపచారం చేయడమే అవుతుంది. ధర్మపురి అనేది వేద పారంపర్యం, చాళుక్యుల శాసన ఔన్నత్యం, కన్నడ-తెలుగు భాషా సాహిత్యాల అపూర్వ సంగమం, సామాజిక స్వావలంబన, ఆలయ సంస్కృతి, పరహితార్థ భూదానాలు అన్నీ మేళవించిన ఒక జీవద్భాష్యం. వేములవాడ అరికేసరి మహారాజు వేయించిన పునాదుల నుంచి పంప మహాకవి ప్రతిభ వరకు, బొమ్మలగుట్టపై వెలసిన జినవల్లభుని తొలి తెలుగు కంద పద్యాల అమృతధారల నుంచి నేటి ఆధునిక విద్యాసంస్థల వరకు ధర్మపురి సాగించిన సాంస్కృతిక ప్రస్థానం సమగ్ర పరిశోధనకు అర్హమైనది. ఈ చారిత్రక ప్రాధాన్యాన్ని నిరూపించే ప్రాచీన తాళపత్రాలు, సంస్థానాల సన్మాన పత్రాలు, పాత జాగీరు ఉత్తర్వులు, రెవెన్యూ నివేదికలు, దాన శాసనాలను ఒకచోట చేర్చి సమగ్ర సంపుటాలుగా శాస్త్రీయంగా భద్రపరచాల్సిన గురుతర బాధ్యత నేటితరంపై ఉంది. గోదావరి తీరాన ప్రతిధ్వనించే వేదనాదం, శిలాఫలకాలపై దాగిన అక్షర సత్యం, ఆ అగ్రహార నేల సాక్ష్యంగా నిలిపిన త్యాగగుణం ధర్మపురిని తెలుగుజాతి చరిత్రలోనే ఒక అపురూప సాంస్కృతిక రాజధానిగా నిరంతరం నిలుపుతూనే ఉంటాయి.

**సంగన భట్ల రామకృష్ణయ్య, ధర్మపురి**

---

### వానాకాలం ఆ సమస్యలు వేధిస్తున్నాయా..

## వేపతో చక్కటి పరిష్కారం..!




మన దేశంలోని సాంప్రదాయక వైద్య విధానాల్లో వేపకు చాలా ప్రాముఖ్యత ఉంది. ముఖ్యంగా వానాకాలంలో సంక్రమించే చర్మ సంబంధితమైన సమస్యల కు వేపకు మించిన పరిష్కారం లేదని నిపుణులు చెబుతున్నారు. వేప నూనె, వేప ఆకులు, వేప పసరు ఇలా ఎన్నో రకాలుగా వేపను సమస్యల పరిష్కారానికి వినియోగించవచ్చు. వేపలో నింబిడిన్, అజాడిరెక్టిన్, ఫ్లేవనాయిడ్స్ లాంటి బయోయాక్టివ్ రసాయనాలు ఉన్నాయి. వీటి కారణంగా ఫంగల్, బ్యాక్టీరియల్ వ్యాధులతోపాటు ఇన్‌ఫ్లమేషన్ నుంచి కూడా రక్షణ లభిస్తుంది. వానాకాలంలో గాల్లో తేమ ఎక్కువగా ఉంటుంది. ఫలితంగా చర్మ సంబంధిత సమస్యలు మొదలవుతాయి. వీటికి వేప చక్కని పరిష్కారం చూపుతుంది. వాతావరణంలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు చెమట ఎక్కువగా ఉత్పత్తి అయ్యి చర్మ రంధ్రాలు మలినాలతో పూడుకుపోతాయి. అది చివరకు బ్లాక్ హెడ్స్, పింపుల్స్ వంటి సమస్యలకు దారి తీస్తుంది. వేపలోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాల కారణంగా బ్యాక్టీరియా ఇబ్బంది తొలగి చర్మానికి స్వాంతన దొరుకుతుందని నిపుణులు చెబుతున్నారు. చర్మంపై తెల్లని పొట్టు రేగడాన్ని ఎగ్జిమా అంటారు. ఈ సమస్య ఉన్న వారిని దురద కూడా వేధిస్తుంది. వానా కాలంలో ఈ సమస్య మరింత తీవ్రమవుతుంది. వేపలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఎగ్జిమా నుంచి ఉపశమనం కలిగిస్తాయని హెల్త్ ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు. ఫైటో కాంపౌండ్స్, ఫ్లేవనాయిడ్స్, అజాడిరాడియోన్ కాంపౌండ్స్ ఎగ్జిమా తీవ్రం కాకుండా నిరోధిస్తాయని అంటున్నారు. సోరియాసిస్ ఉన్న వారిలో చర్మంపై పొలుసులతో కూడిన ఎర్రటి ప్యాచెస్ ఏర్పడతాయి. దురద కూడా పెరుగుతుంది.

వానాకాలంలో గాల్లోని తేమ కారణంగా సమస్య మరింత తీవ్రమవుతుంది. అయితే వేప పసరు చర్మానికి రాసుకుంటే సోరియాసిస్ నుంచి తక్షణ ఉపశమనం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. వేప నూనెలో గాయాలను త్వరగా మానేలా చేసే గుణం కూడా ఉందని తెలుపుతున్నారు. అదేవిధంగా వానాకాలంలో అథ్లెట్స్ ఫుట్, రింగ్ వార్మ్, కాండిడియాసిస్ వంటి ఫంగల్ ఇన్ఫెక్షన్లు కూడా ఎక్కువవుతాయి. అయితే వేపలోని యాంటీఫంగల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఈ సమస్యలకు సులువుగా చెక్ పెడతాయి. ఫంగస్ పెరుగుదలను అడ్డుకుని వ్యాధులను నిరోధిస్తాయి. కాబట్టి ఈ కాలంలో వచ్చే అనేక సమస్యలకు వేప మంచి పరిష్కారమని నిపుణులు సూచిస్తున్నారు.

## నేరేడు పండ్ల లాభాలు తెలిస్తే వదలరు..

వేసవికాలంలో లభించే పండ్లలో నేరేడు పండు ఒకటి. ఇందులో విటమిన్ సి, ఐరన్, పొటాషియం, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కావున వీటిని తింటే ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు అందుతాయి. ఆయుర్వేదం, ఆధునిక వైద్యం రెండింటిలోనూ దీన్ని ప్రయోజనకరంగా పరిగణిస్తారు. డయాబెటిస్ ఉన్నవారికి నేరేడు పండ్లు ఎంతో మేలు చేస్తాయి. దీనిలో ఉండే జామున్, జాముసీన్ వంటి రసాయనాలు రక్తంలోని చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. అలాగే, ఇందులో అధికంగా ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం, అజీర్ణం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి. నేరేడు పండ్లు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇందులో ఉండే విటమిన్ సి, ఐరన్, యాంటీ ఆక్సిడెంట్లు శరీరాన్ని వైరస్, బ్యాక్టీరియా నుంచి రక్షిస్తాయి. అలాగే, పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు రక్తపోటు, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. బరువు తగ్గాలనుకునేవారు దీని తినొచ్చు. ఇందులో తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ ఉంటుంది. కావున దీన్ని తీసుకున్నప్పుడు కడుపు నిండిన భావన కలుగుతుంది. ఇది జీవక్రియను వేగవంతం చేసి బరువు తగ్గించడంలో సహాయపడుతుంది. చర్మ ఆరోగ్యానికి కూడా నేరేడు ఉపయోగపడుతుంది. ఇందులోని విటమిన్, యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని యవ్వనంగా, ప్రకాశవంతంగా ఉంచుతాయి. ఇది కాలేయా

## మఖానా.. మంచిదేనా?



'ఫూల్ మఖానా'ను చాలామంది హెల్దీ స్నాక్స్‌గా తీసుకుంటున్నారు. శరీరానికి కావాల్సిన ప్రొటీన్, ఫైబర్, యాంటి ఆక్సిడెంట్లను పొందుతున్నారు. ఆరోగ్యానికి భరోసానిచ్చే ఈ తామర విత్తనాలు.. కొందరికి మాత్రం హాని కలిగిస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొన్నిరకాల అనారోగ్య సమస్యలతో బాధపడేవారు.. 'మఖానా'కు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. గర్భిణులు మఖానాను పరిమితంగానే తీసుకోవాలి. వీటిని ఎక్కువగా తీసుకుంటే.. శరీరంలో వేడి ఉత్పత్తి అవుతుంది. దాంతో అసౌకర్యం ఏర్పడుతుంది. కాబట్టి, వైద్యుడిని సంప్రదించిన తర్వాతే.. మఖానాను తినాలి. కిడ్నీ సమస్యలతో బాధపడేవారికీ.. మఖానా మంచిది కాదు. ఇందులో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. మూత్రపిండాల సమస్య ఉన్నప్పుడు.. శరీరంలో పొటాషియం స్థాయిలు పెరుగుతాయి. దీర్ఘకాలంలో గుండె సమస్యలకు దారితీస్తుంది. కాబట్టి, కిడ్నీరోగులు 'మఖానా' ముట్టకుంటేనే బెటర్! మఖానా తింటే కొందరిలో జీర్ణ సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. ఇందులో అధిక మొత్తంలో లభించే ఫైబర్.. కొన్నిసార్లు గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలను సృష్టిస్తుంది. అల్సర్, గుండెల్లో మంట, ఇతర జీర్ణ సమస్యలుంటే.. మఖానాను పక్కన పెట్టేయాలి. కొందరిలో 'మఖానా' అలెర్జీలకు దారితీస్తుంది. చర్మంపై దద్దుర్లు, దురద, ఇతర ఇన్‌ఫెక్షన్లు కనిపిస్తాయి. మఖానా తిన్నప్పుడు ఏదైనా అలెర్జీ వచ్చినట్లయితే.. వీటికి దూరంగా ఉండాలి. తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించాలి. మఖానాలో కార్బోహైడ్రేట్లు అధిక మొత్తంలో లభిస్తాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయులను పెంచుతాయి. కాబట్టి, డయాబెటిస్ ఉన్నవారు వీటికి దూరంగా ఉండటమే మంచిది. వైద్యుడి సలహా మేరకు పరిమితంగా తీసుకోవాలి.

## షుగర్ ఉన్నా.. ఈ నాలుగు ఫ్రూట్స్ తినొచ్చు!

సాధారణంగా పండ్లు తియ్యగా ఉంటాయి కాబట్టి, అందులో చక్కెర ఉంటుందని, డయాబెటిస్ ఉన్నవారు తినకూడదని అనుకుంటారు. అయితే కొన్ని పండ్లను మధుమేహులు కూడా నిరభ్యంతరంగా తీసుకోవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతూనే, అవసరమైన పోషకాలను అందించే నాలుగు పండ్ల గురించి తెలుసుకుందాం.

ఆహారపు అలవాట్లపై సరైన అవగాహన లేకపోవడం వల్ల చాలామంది మధుమేహ రోగులు పండ్లకు దూరంగా ఉంటారు. పండ్లలో సహజ సిద్ధమైన చక్కెర ఉంటుందనే భయంతో వాటిని తినడానికి సందేహిస్తారు. కానీ కొన్ని పండ్లు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ (జీఐ) కలిగి ఉంటాయి, ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నెమ్మదిగా పెంచుతాయి. అటువంటి పండ్లను తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన రీతిలో పోషకాలను పొందవచ్చు.

డయాబెటిస్ ఉన్నవారికి మేలు చేసే పండ్లు

యాపిల్స్: వీటిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను నెమ్మదించేలా చేస్తుంది, తద్వారా రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా నిరోధిస్తుంది. యాపిల్స్ తినడం వల్ల కడుపు నిండిన భావన కలిగి, అనవసరమైన స్నాక్స్ తీసుకోవాలనే కోరిక తగ్గుతుంది.

నారింజ: విటమిన్ సి కి గొప్ప వనరు అయిన నారింజలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. దీనిలోని యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచడానికి కూడా సహాయపడతాయి.

బెర్రీ పండ్లు: స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు వంటి బెర్రీలలో యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడటమే కాకుండా, శరీరంలో ఇన్ ఫ్లమేషన్ ను తగ్గించడంలో కూడా దోహదపడతాయి.

కివి ఫ్రూట్స్: కివిలో విటమిన్ సి, విటమిన్ కె, ఫైబర్ సమృద్ధిగా ఉంటాయి. ఇది చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

అయితే, మధుమేహులు పండ్లను తీసుకునేటప్పుడు వాటి పరిమాణంపై శ్రద్ధ వహించాలి. ఏవైనా సందేహాలుంటే, మీ వైద్యుడిని లేదా డైటీషియన్‌ను సంప్రదించడం మంచిది. వారు మీ ఆరోగ్య పరిస్థితికి తగిన సలహాలను అందిస్తారు.

# 16వ వార్డులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ..



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని16 వ వార్డ్ బిజెపి కౌన్సిలర్ ఆధ్వర్యంలో రేషన్ షాపు వద్ద స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అరిసె వనజ మురళీ మాట్లాడుతూ ప్రభుత్వం యొక్క సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చర్యలు చేపట్టాలని మరియు సన్న బియ్యం పంపిణీ లో కూడా కేంద్ర ప్రభుత్వం వాటా ఉందని అన్నారు..

ఈ సన్నబియ్యం బీదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మరియు దీని ద్వారా ఎంతో మంది లబ్ధిదారులు తన జీవితాలలో వెలుగు నింపుతున్నారని అని అన్నారు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఈ కార్యక్రమంలో హామీ ఇచ్చారు ఇప్పటికే ఎన్నో వినూత్నహొహొకార్యక్రమాలు చేపట్టి ప్రజలలో అవగాహన చేపట్టే దిశగా ముందంజలో ఉన్నామని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అరిసే మురళి మరియు రేషన్ షాప్ డీలర్ బర్ల లక్ష్మణ్ మరియుహొహొవార్డు ఇన్చార్జిహొహొమ్యా డం గోపిహొ సూరి మరియు పట్టణ ప్రజలు 16 వ వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

# గణపతి నిమజ్జన వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జి సత్యప్రసాద్..

డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్



జగిత్యాలజిల్లా మెట్‌పల్లి పట్టణ మున్సిపల్ పరిధిలో శనివారం వట్టి వాగు వద్ద గణపతి నిమజ్జన వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జి సత్యప్రసాద్ కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 23, 24 నిర్వహించే వినాయక నిమజ్జన వేడుకలకు పగడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు శోభాయాత్రలు నిమజ్జన కార్యక్రమాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించా లని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మెట్‌పల్లిహొడిఎస్పీ ఏ రాములు మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ ఆర్డిఓ ఎమ్మార్వో ఇతర అధికారులు పాల్గొన్నారు

# నాయీ బ్రాహ్మణ గజానన మండలిలో ఘనంగా అన్నదానం



లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

మంథని మున్సిపల్ 7వ వార్డులోని నాయీ బ్రాహ్మణ గజానన మండలిలో గణపతి నవరాత్రుల సందర్భంగా అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మంథని నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు మంథని సౌందర్య--సురేష్ (సూరి) దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో అన్నప్రసాదాన్ని స్వీకరించారు. గణపయ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మన్.నాయీ బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు, రజక సంఘం సభ్యులు ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని



మంథని మండలం గుంజపడుగు గ్రామంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 1300 వందల స్మార్ట్ రేషన్ కార్డులు శనివారం పంపిణీ సర్పంచ్ దండేవేన సంధ్య బానేష్ గారి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది అనంతరం సర్పంచ్ ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎల్క లక్ష్మి, వార్డు సభ్యులు దేవుళ్ళ లక్ష్మి, బాగే రాజేశ్వరి, బోగే సంపత్, కాంగ్రెస్ నాయకులు బొల్లి సమ్మయ్య, కాశీపేట శ్రీకాంత్, జిపివో రవీందర్, రేషన్ డీలర్స్ పిన్న శ్రీనివాస్, కాసిపేట సాగర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# హెచ్ఎం సార్‌కు ఘన సన్మానం

టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

ఈ రోజున పెద్దపెల్లి జిల్లా మంథని ముత్తారం మండలం; గ్రామం పోతారంలో ప్రైమరీ హై స్కూల్;( హెచ్ఎం) గౌరవనీయులు శ్రీ సత్తయ్య సారుకు; ఘన సన్మాన కార్యక్రమం జరిగింది. ఉత్తమ ఉపాధ్యాయులు అవార్డు పొందినందుకు శనివారం పోతారం గ్రామంలో ప్రైమరీ హై స్కూల్లో హెచ్ఎం సార్ కు ఘన సన్మానం కార్యక్రమం చేయడం జరిగింది; ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు; నెత్తెట్ల శ్రావణ్; చెల్కల నరేందర్; తుదూరి రాజయ్య; గోనెల సంతు;ఊట్ల శ్రీను; ముస్కె అశోక్; నాంసాని సునీల్ కుమార్; ఉప్పు ప్రేమ్ కుమార్; ఇట్టి సన్మాన కార్యక్రమంలో పాల్గొని సార్ శుభాకాంక్షలు తెలియజేశారు

# గణపతి మండపంలో కూచిపూడి నృత్యాలు..

ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట



వరంగల్ నగర రంగసాయిపేటలోని రుద్రమ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో శనివారం రోజున సిల్వర్ క్రౌన్ స్కూల్ విద్యార్థులచే పసుపులేటి బిందుమతి శిష్య బృందంచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా రుద్రమ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అందరూ కలిసి విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. అనంతరం బిందుమతి గారిని శాలువతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో రుద్రమ నగర్ గణపతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు పసుపులేటి హనుమంతరావు, కర్ణ వేణుగోపాల్, కొంగరి లక్ష్మీనారాయణ, బత్తుల సుదర్శన్,కొంతం వెంకన్న, బోడ కృష్ణ,మట్టపల్లి దేవేందర్,ఆకుల మహేందర్, రాచమల్ల రాజేష్, సతీష్,పసుపులేటి పూర్ణచందర్, గుండు దిలీప్ కుమార్, పోగుల సుతేజ్, సిద్ధార్థ, కుశాల్,రాజ్ కుమార్,బోగోజు రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ జెడ్పిటిసి సభ్యురాలు మైదం భారతి..



టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం శనివారం ఆదివారంపేట ఎస్సీ కాలనీ లోని వినాయకుడి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయించిన మాజీ జెడ్పిటిసి సభ్యురాలు మైదం భారతి వరప్రసాద్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురవాలని రైతులు పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని వినాయకుడిని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇల్లందుల సంజీవ్ దంపతులు కాంగ్రెస్ నాయకులు చింతల శ్రీనివాస రెడ్డి చిప్పకుర్తి స్వామి . కన్నూరి శివ. కన్నూరి ధోని తదితరులు పాల్గొన్నారు.

# చీకటి స్వరూప-వీరస్వామిల ఆధ్వర్యంలో మహా అన్నదాన వితరణ కార్యక్రమం..

## ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నేత విష్ణువర్ధన రెడ్డి



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా స్నేహా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాగన్న దర్వాజా వద్ద మహా అన్నదానం వితరణ కార్యక్ర మాన్ని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత.. చీకటి స్వరూప వీరస్వామి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మొదట గణపతి పూజ అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మహా అన్నదాన కార్యక్రమాన్ని గణపతి నవ రాత్రి ఉత్సవాల్లో నిర్వహిస్తున్న చీకటి స్వరూప.. వీరస్వామి లను ఆయన అభినందించారు. గణపతిని పూజించి ఆరాధించే వారికి అన్ని శుభాలు జరుగు తాయి అన్నారు. నగర ప్రజలందరికీ గణపతి నవరాత్రి ఉత్సవాల శుభాకాంక్షలు అని ఆయన తెలిపారు. ఆ భగవంతుడు అందరికీ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు విగ్రహ దాత.. చీకటి స్వరూప.. వీరస్వామిలతో.. పాటుగా మాజీ కార్పొరేటర్ తోట వెంకన్న, చీకటి ఆనంద్, పుప్పాల ప్రభాకర్, కానుగంటి శేఖర్, మాజీ కౌన్సిలర్ గోపు సారయ్య, రావుల సుదర్శన్, మరియు నేతలు, సాంబరాజు శివ, చీకటి రాజు, సాంబరాజు వికాస్, వైనాలా శ్రీను, చీకటి కిషోర్, చీకటి నవీన్, చీకటి సాంబయ్య, చీకటి క్రాంతి, చీకటి కిరణ్, చీకటి కీర్తి, తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ లక్ష్మీ గణపతి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా మహా అన్నదానం.. భక్తులతో కిటకిటలాడిన గణపతి మండపం..



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

31వ డివిజన్ శ్రీ లక్ష్మీ గణపతి యూత్ అసోసియేషన్ 13వ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఉదయం నుంచే గణపతి మండపం భక్తులతో కిటకిటలాడింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ మామిండ్ల రాజు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, డీసీసీ మెంబర్ మామిండ్ల సురేష్ హాజరయ్యా రు. అనంతరం వారు భక్తులతో కలిసి అన్నదానంలో పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ గణపతి అసోసియేషన్ సభ్యులు అభిలాష్, పవన్, కిరణ్, మండల మహేష్, ఆకుబత్తిని నాగరాజ్, జై చంద్ర, అరెల్లి నాగరాజ్, రోహిత్, రాకేష్, జాశ్వంత్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య దంపతుల జన్మదిన వేడుకలు..

ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట




వరంగల్ నగరంలో గల రంగసాయిపేట శంభునిపేట జంక్షన్ నందు శనివారం రోజున లయన్స్ క్లబ్ మాజీ జిల్లా గవర్నర్ డాక్టర్ కే చంద్రశేఖర్ ఆర్య , వారి సతీమణి డాక్టర్ కే రాజేశ్వరి రిటైర్డ్ చీఫ్ మెడికల్ ఆఫీసర్, దంపతుల పుట్టినరోజు సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆత్మీయ వారి ఆధ్వర్యంలో శనివారం రోజున ఘనంగా అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో సుమారు 500 మందికి అన్నదానం నిర్వహించడం జరిగింది. నూతన గవర్నర్ సుధాకర్ రెడ్డి అన్న వితరణ కార్యక్రమానికి విచ్చేసి ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ దంపతులిద్దరూ ఒకటే రోజున పుట్టడం చాలా అదృష్టమని కొనియాడారు చాలా కష్టపడి రంగసాయిపేటలో శివశ్రీ హాస్పిటల్ నిర్మించుకున్నారు పేద మధ్య తరగతి కుటుంబాలకు ఎంతోమందికి సేవ చేశారు నిరాడంబరత అంకితభావం సేవ చేయాలన్న ఉద్దేశంతో ఎంతోకాలంగా లయన్స్ క్లబ్ లో ఉంటూ వారి సేవలను కొనసాగిస్తున్నారని కొనియాడారు ఈ కార్యక్రమంలో రెండవ గవర్నర్ రేవూరి రమణ రెడ్డి,డా. సురేష్,పాము శ్రీనివాస్ చల్ల రఘునాథ్ రెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ తౌసండ్ పిల్లర్స్ పి . స్.టి.లు,లయన్స్ క్లబ్ ఆఫ్ ఆత్మీయ ప్రెసిడెంట్ వేణుగోపాల్ సెక్రటరీ శ్రీనివాస్ మరియు ట్రెజరులు,తుప్పరీ సోమయ్యా పాల్గొన్నారు అలాగే లైన్స్ క్లబ్ ఆఫ్ ఆత్మీయ ప్రేమలత మాజీ ప్రెసిడెంట్ సమ్మయ్య డైరెక్టర్ గుండెబోయిన విష్ణువర్ధన్ వైస్ ప్రెసిడెంట్ రామచందర్ గుర్రపు, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చిన్న ఓదాల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసుల పంపిణీ



లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

మంథని మండలం చిన్న ఓదాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం బి. శారద ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమావేశం శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదల, క్రమశిక్షణ మరియు పాఠశాల సమగ్ర అభివృద్ధిపై ఈ సందర్భంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సుదీర్ఘంగా చర్చించారు. సమావేశం అనంతరం గ్రామ సర్పంచ్ నాగుల శారద రాజయ్య చేతుల మీదుగా విద్యార్థులకు భోజన ప్లేట్లు, గ్లాసులను పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో పచ్చదనం పెంపొందించేందుకు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు కలిసి పూల మొక్కలు, పండ్ల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ నాగుల శారద రాజయ్య, ఉప సర్పంచ్ వేముల శ్రావణ్ కుమార్, వార్డు సభ్యులు ముత్యాల లక్ష్మణ్, మంథని లావణ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పాఠశాల అభివృద్ధికి గ్రామస్థులు, తల్లిదండ్రులు ఎల్లవేళలా సహకరించాలని ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ముత్యాల చంద్రశేఖర్, ముత్యాల రాజేష్లతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు లింగాల శేఖర్, గువ్వల పద్మ, మంథని లావణ్య, చేద రజిత, మంథని సుప్రియ, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ యాదవ్‌కు ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ యూత్ నేత విష్ణువర్ధన్ రెడ్డి..

ప్రత్యక్ష సాక్షి వరంగల్ ప్రతినిధి

వరంగల్ పశ్చిమ నియోజక వర్గం 52వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పెద్దబోయిన గణేష్ యాదవ్ ప్రమాదవశాత్తు మృతి చెందగా శనివారం ఎంజీఎం మార్చురీ వద్ద గణేష్ యాదవ్ భౌతిక దేహానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు విష్ణువర్ధన్ రెడ్డి నివాళు లర్పించారు.గణేష్ యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించి,వారి కుటుం బానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com